గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర కార్తీక బ॥ ౪ శనివారము (౧౨ నవంబరు ౧౯౨౭) } సంచిక ౯౧

అధిక ప్రసంగాలు

మన రాష్ట్రములో పత్రిక సంఖ్య దినదినము హెచ్చుచున్నది. ఇది సంతోషకరమే. కాని వానిని చదువు వారున్నారా?

* * * * *

పత్రికలోని విషయములగూర్చి మనవారిని ప్రశ్నించిన విద్యాధికులు చప్పిడి వ్రాతలని యందురు. గ్రామ వాసుల నడిగినచో "పత్రికలు ప్రపంచ వ్యాపారాలవల్ల మాకేమిలాభం, మా తహసీల్దారు, తాలూక్దారుల సంగతి, బందోబస్తు మాల్గుజారీ కిస్తీలు, ఆహా కామలు మాకు కావాలె. స్త్రీలను ముట్టిగితే నేమి, చెవిలో జట్టు నిగిండ నుండేటేమిటి?" అని అంటారు. కొద్దిగ వ్యవహారమునందు దిగువారు, "ఈ అఖ్బారులో అదాలత్ ఫైసలాలు, వజాయప్తు వుండవు. సంఘాలు, సంస్కారాలు మాకు గిట్టవు" అని మూతి విరిచెదరు. వ్యాపారులు ధాన్య ప్రు ధరలు కోరుతారు. ఇవియున్న జన సామాన్యమునకు పత్రికాభిరుచి కలుగునేమో?

* * * * *

మన నగరమునందు రోడ్లు బాగు లేనందున మోటారుబండ్ల మరికిరమ్మతులవల్ల వ్యాపారులకు చాల లాభము కలుగుచున్నదట.

* * * * *

ఒకచోట గతించిన సంవత్సరమున తహశీలులో జేసిన లెఖ్ఖ ఈ సంవత్సర మందిపట్ల ఇదియే. ఈ దేశములో కూడ సామాన్యముగ సత్యాగ్రహాల్లు జరుగు తున్నను సెలలు జరుగునని అంటారు

* * * * *

ఉస్మానియా విశ్వ విద్యాలయము వలన ఏమి లాభము కలిగినది? కలుగలేమి బి. ఏ. ప్యాసు అయినవారందరులో బయలు దేరినారు కొందరు. వీరిలో నిరుద్యోగము బయలు దేరినది. దీనికి కారణ మెవరు?

* * * * *

విద్యా ప్రణాళిక అంగీకరించు వారు విద్యాభ్యాసము చేయుట ఉద్యోగము కొరకేనని విడిచిన పరచిన వారు. ఉద్యోగముల కొరకు అభ్యర్థుల సంఖ్య హెచ్చుటచే విద్యయొక్క యుద్దేశము ఉద్యోగము కాదని చాటుచున్నారు. కాని విద్యా విధానమునందట్టి మార్పు కలిగించ రేలకో!

* * * * *

కోరోమండల్ తీరములో తుపాను వచ్చి నెల్లూరును చేరినపుడు భీకర కృత్యము చాల్చినది. ఆకాశమునకు వందల కొలది జనుల ప్రాణముల తన పొట్టలో వేసికొనినది. ఇంతటితో తృప్తి నొందక తన ప్రతినిధి యగు కలరాను నియమించి వెడలినది. నెల్లూరు విమువగాచె అయోమయ మయినది కాబోలు. పోల్చుచు మాల్గుము వె ప్రదేశాల. కట్టలో చేరినది అంతటే ఇతరచోట్ల కొంతకొంత నష్టం కలుగక పోలేదు.

* * * * *

రాజ్యప్రతినిధిగారు భారతీయ నాయకుల సందర్శించి ఆహ్వానించి ఒకరొకరితో రహస్య సంభాషణ జరిపినారు. కాని వారి సంభాషణ ఫలితము ప్రజలకు తెలియదు. ఏమి ఆలోచన చేయుచున్నారో సెలవిచ్చిన తెలుగలదు

* * * * *

రాయలు కమిషను నాటకమున నాంది ప్రస్తావనల భాగము ముగిసినది. ప్రథమాంకములో ప్రథమరంగము ఆరంభమగుచున్నది. ఆ నిక ఎక్కబడినది ముఖ్య పాత్రలు గనబడిరి.

* * * * *

ఒకచోట మూగలు విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు అగౌరవ పరచినాడట. దానిపై విద్యార్థులు సమ్మెకట్టి పాఠశాలకు పోలేదట. పాఠశాల కమిటీవారు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల నవమానించి తప్పుచేసెనని గోరినట. విద్యార్థులకన్న పౌరులు కలిగించాదనని ఒప్పుకొనెనట. తలిదండ్రుల ప్రోత్సాహముపై విద్యార్థులిప్పుడు పాఠశాలకు వెళ్లుచున్నారు.

* * * * *

ఈ వార్త విద్యార్థులకు సంతసమును, ఉపాధ్యాయులకు విచారమును కలిగింపగలదు. ఏమంటారా? కాలిపాంచ్ర్యము సాయమును మనసులలో చేయుచున్నట్లు వీరు కూడ మార్గము సహించి సమ్మె అను గవంగు తారనిమ్ము.

గ్రామ పునర్నిర్మాణము

బాబు కాళీమోహన ఘోషు గారి పర్యటన నివేదిక

పశువుల మేతకొరకు తగు యేర్పాట్లు చేయవలయును. తెల్లగొత్తెలను వరంగల్లు కంబళ్లకై సాకవలయును. విక్రయశాలలేర్పరుచవలయును. అస్పృశ్యుల కొఱకు రాత్రి పాఠశాలలు స్థాపించవలయును. నిర్బంధ ప్రారంభోచిత విద్య ప్రవేశపెట్టవలయును. గ్రామముల పారిశుద్ధ్యము హీనస్థితియందున్నది కాన పారిశుద్ధ్యము గూర్చి శ్రద్ధవహించుట ముఖ్యాతిముఖ్యము.

[హైద్రాబాదు కేంద్ర సహకార సంఘ పక్షమున రవీంద్రనాథ టాగోరుగారి విశ్వభారతి విశ్వవిద్యాలయపు వ్యవసాయ శాఖాధ్యక్షులగు కాళీమోహన ఘోషుగారు రెండు నెలలు పర్యటనము సలిపి గ్రామముల ప్రస్తుత స్థితిగతుల గూర్చి తమ అభిప్రాయము వెలువరించియున్నారు. గ్రామ పునర్నిర్మాణము గూర్చి వారిచే తయారు చేయబడిన స్కీము ఆయా శాఖాధికారుల విచారణయందున్నది. గో. ప. సం.]

నేను వరంగల్లు మహబూబు నగరము, మెదకు, ఔరంగాబాదు, నల్గొండ, జిల్లాలలోని కొన్ని గ్రామముల దర్శించితిని. గ్రామములలోని పటేలు పట్వారీలను, ఇతర ముఖ్యులను, జనసంఖ్య, భూమి విభాగము, పంటలు, ఇర్రిగేషను పద్ధతి, ఎరువులు, పశువులు, కోళ్ళను సాకుట, వాణిజ్యము, వస్త్రములు నేయుట, ఆహార పదార్థములు, పరిశ్రమలు, కాయకష్టము, సహకారోద్యమము, విద్య, పారిశుద్ధ్యము, మున్నగువానిగూర్చి (౧౨౦) ప్రశ్నలు అడిగి తెలిసికొంటిని. నాకు తెలిపిన విషయములు పరిశీలించుటకు వ్యవధి కలుగలేదు. అయినను వారి యుత్తరముల వలన రాష్ట్రముయొక్క ఆర్థిక, సాంఘిక పరిస్థితుల గూర్చి తేటపడుచున్నది.

ఆబ్పాషి (ఇరిగేషన్)

ప్రభుత్వమువారు గ్రామములో నీటి పారుదల గూర్చి యేర్పాట్లు చేయుచున్నారు. చెరువులు, బావుల, స్థితి బాగుగ నున్నది. ప్రభుత్వమువారు సహకార శాఖద్వారా బావులతోడుట కొఱకు [illegible] లక్షల రూపాయిల అప్పు నిచ్చుచున్నారు. ఈ ఋణము రైతు మూడు సంవత్సరములలో తీర్చవలయును. ఈ సహాయము క్షామమున్న ప్రదేశములలో చాల మేలు కలిగించునని నా యభిప్రాయము. అప్పుచెల్లించు కాలము పొడిగించిన రైతులకు సులభమగును.

పశువులు

మొత్తము పశువుల సంఖ్య [illegible] అందు [illegible] గొత్తెలు [illegible] మేకలు [illegible]. ఈ రాష్ట్రముయొక్క పశువుల సంగతి [illegible] దేశముకన్న మేలైనవిగ [illegible]. కాని ఇచటి వాతావరణమును, [illegible] బలము గల పశువులవసరమయి యుండ [illegible] మేత గూర్చి తగు యేర్పాట్లు చేయవలయును. రైతులు గోవులను వ్యవసాయపు పనులకొఱకును, గేదెలను పాలకొఱకును, ఉపయోగించెదరు. గ్రామములయందు పశువుల మేతకొఱకు తగు భూములు లేవు. అందువలన ఇక్కడ కూడ మేత విషయమున ప్రాముఖ్యము గలదు.

తివాచులు, కంబళులు, వ్యాపారమిచట ముఖ్యమయినది. ఇది ఉన్నిపైన నాధారపడి యున్నది. కాని కంబళులు లేనందున ఈ విషయములో ఇబ్బంది కలుగుచున్నది. కనుక మేత గూర్చి శాస్త్రరీత్యా పరిశోధన సలిపినచో ఈ ఇబ్బందులు తొలగిపోగలవు. వంగదేశపు గొత్తెలకన్న ఈ ప్రాంతము గొత్తెలు బలము గలవి.

ప్రతి సంవత్సరమీ రాష్ట్రము నుండి నలుబది లక్షల ఇరువదినాలుగు వేల రూపాయిల విలువ గల పశువులు విక్రయింపబడి ఇతర ప్రాంతములకు పోవుచున్నట్లు ప్రభుత్వము వారి లెక్కలవలన తేలుచున్నది. దీని వలన భావి పశువృద్ధి చాల బాధకరముగ నుండునని నమ్మకము గలదు. కనుక సహకార సిద్ధాంతము ననుసరించి గొత్తెలు, మేకలు, కోళ్లు, సాకనేర్పాట్లు చేయవలయును.

పశువృద్ధికొఱకు కొంతధనము వ్యయపరచవలయును. దీనిచే మేలైన కోడెలను కొని రైతులకొసంగవలయును. వాని సంరక్షణ విషయములో దిగువ పద్ధతు లవలంబించవలయును:—

(౧) ఉత్పత్తి చేయుటకు కావలసిన కొంతవరకు [illegible] గైకొనుట.

(౨) వీనిని పురసారిశుద్ధ్య బందెలను, మోటలకును కొన్ని గంటలు పని తీసికొనవలయును. వీనిని పనిలేక యుంచిన బలము త్వరగా నశించి పోవునని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. కనుక దీనివలన సంరక్షణ జరుగును. బలముకూడ తరుగదు.

ఇచ్చట కోళ్లు గ్రుడ్లు తక్కువ పెట్టును. కనుక వ్యవసాయ శాఖవారు ఇచట కోళ్ళను గ్రుడ్లు పెట్టు నట్టి కోళ్ల [illegible] నుండి ఉత్పత్తి సంపాదించవలయును. దీనియందు నిపుణులగుటకు కొందరికి విద్యార్థి వేతనము లొసంగి విశ్వభారతి విశ్వవిద్యాలయమునకు పంపవలయును

పరిశ్రమలు

ఈ రాష్ట్రమున [illegible] వృత్తి పరిశ్రమలు. దీనితో [illegible] జీవించుచున్నారు. నేత తివాచులు, వస్త్రములు, కంబళులు, పట్టు, వెండి ఇత్తడి పాత్ర సామాను చేయువారి సహకార సంఘముల దర్శించితిని. వంగదేశము కన్న నిచట నేతపనుల గూర్చి తగు యేర్పాట్లు గలవు. గత మూడు సంవత్సరములలో సహకారశాఖ, పరిశ్రమల శాఖలచే వడ్డీ లేకుండ [illegible] యొసంగ బడినది. దీనివలన పరిశ్రమికులకు సాహుకారుల బాధ తొలగి పోయినది. పూర్వము వీరు వడ్డీ సాహుకారులకు చెల్లించిన పిదప యేమియు మిగులకుండెను. కొన్ని సమయములలో సిద్ధపరచిన వస్తువులు స్వల్ప వెలలకు సాహుకారుల కొప్పగించుచుండిరి.

జన సంఖ్యయందు సుమారు యేడవభాగము చేతి పనులపైన జీవించుచున్నారు. చేనేతగాండ్రకు తమ వస్త్రములు విక్రయించుటలో చాల కష్టములు సంభవించుచున్నవి. జంపుఖానాలు (శతరంజీలు) కొను వారిచట తక్కువగా నున్నారు. (కాని యితర ప్రాంతములలో హెచ్చు యుండవచ్చును.) వరంగల్లు నందొక సహకార విక్రయశాల నేర్పరచిన, ఇండస్ట్రియల్ స్టోర్ (పరిశ్రమల కేంద్ర విక్రయశాల) ద్వార యూరోపునందు విక్రయించుట కేర్పాటుజేసిన ఈ పరిశ్రమ వృద్ధి జెందగలదు. ఈ రాష్ట్రమునందలి ఉన్ని పంజాబు దేశము దానికంటె మేలైనది కాదు. తెల్ల గొత్తెల సంఖ్య వృద్ధిచేయవలయును. ఈ రాష్ట్రమునందు గల గొత్తెలు నల్లవి. అందుచే వరంగల్లు కంబళులకు తెల్లగొత్తెలు కావలసియున్నవి. కనుక మేలైన తెల్లగొత్తెల దెచ్చి వరంగల్లు జిల్లాలో సహకార సంఘముద్వారా వాని సంఖ్య వృద్ధి పరచుటకు ప్రయత్నించవలయును. ఈ కంబళులు బెహారు దేశము వానికన్న మేలైనవి. కనుక మంచి యేర్పాటులపై ఈ పరిశ్రమ నడిపిన కలకత్తా నగరమున వ్యాపారము చేయవచ్చును.

ప్రత్తి ౧ కోటి [illegible] లక్షల [illegible] వేల ఎకరములు సేద్యము చేయబడుచున్నవి. ప్రతిసంవత్సరము ౫ కోట్ల [illegible] లక్షల రూపాయిల ప్రత్తి ఎగుమతి చేయబడుచున్నది. (వ్యాపారసూత్రములు తెలియనందున రైతులు ప్రత్తి తక్కువధరలకు విక్రయించి దానిచే సిద్ధమగు వస్తువుల హెచ్చు వెలలకు గొనుచున్నారు. వ్యవసాయదారులకు, పరిశ్రామికులకు, సంబంధము కలిగించుటకును మధ్యవర్తుల నష్టమునుండి తొలగించుటకును సహకారశాఖవారికి విక్రయ సంఘము స్థాపించుటకై విన్నవించవలసియున్నది.) వీనివలన వ్యవసాయదారులకును, పరిశ్రామికులకును, లాభము కలుగును. గ్రామములు [illegible] సౌకర్యము [illegible] వారికి [illegible] జిల్లాలలో సహకార సిద్ధాంతములపై నేత శాలలు స్థాపించుట మేలగు పద్ధతి అయియుండవచ్చును.) దీనివలన గ్రామవాసుల కవసరములు తీరును. గ్రామములలో [illegible] కలుగును కాన [illegible]

పులయొక్కయు, తయారగు వస్తువులయొక్కయు, వెలలు యెల్లప్పుడొకే విధముగ నుండవచ్చును. వెలల హెచ్చు తగ్గులవలన నష్టము కలుగదు. ఇంతియ కాక వ్యవసాయకారులును, సాహుకారుల అధిక ఇబ్బం దులనుండి విముక్తులగుదురు. పరిశ్రామికులకు ఋణము ఇచ్చు సంఘములవలెను విక్రయశాల లేర్పడవలెను. విక్రయమునకు ఆ ప్రాంతపు జనసామాన్యము మాట్లా డు భాష వచ్చిన వారినే సేల్సుమెన్లుగా నియ మించుట తగును. వీరు తమతో దర్జాలక్ష్యము సంపాదించుకొనక పరిశ్రామికులు మొదలగు వారితో కలసి మెలసి యుండవలయును. ఔరంగాబాదు నందలి కొందఱు పరిశ్రామికుల స్థితిగతులను బట్టి విక్రయశాలలు స్థాపించుట అవసరమని తేలుచున్నది.

మెదకునందు అద్దకపుపని సంఘము బాగుగ జరుగుచున్నది. అద్దకపు బట్టలు అచటనే చాల విక్రయ మగుచున్నవి. ప్రతి సభ్యుని ఆదాయము నెలకు సుమారు రు 30 లు. విక్రయశాల నేర్పరచిన వారి ఆదాయము హెచ్చగలదు. ఈ అద్దకపు వస్త్రాలు మున్నగునవి కలకత్తాలో చాల ఎక్కువ విక్రయింపబడ గలవు. కనుక ఆ ప్రాంతములలో విక్రయశాలలును, హైదరాబాదులో కేంద్ర విక్రయశాలయును స్థాపించి వ్యాపారమువలన బహు సులభముగ విక్రయింపబడ గలవు.

కాగితపు పరిశ్రమగూర్చి ప్రస్తుత నాగరిక పద్ధతులవలంబించనిచో ఈ పరిశ్రమ నిలుచునట్లు కాన రాదు. ప్రస్తుత పద్ధతి వ్యర్థమయినది. ఈ పరిశ్రమా భివృద్ధికొఱకు కాగజీపురము మున్నగు ప్రదేశములందు స్థాపింపబడిన సంఘముల స్థితి బాగుగ లేదు.

హైదరాబాదునందు కేంద్ర విక్రయశాల స్థాపించి పరిశ్రమల సంఘములచే తయారగు వస్తువులు విక్ర యించుటకు సౌకర్యములు కలిగించబడినది. ఇది యెం తయు ప్రశంసనీయము.

విద్య

ప్రారంభవిద్య ఉచితముగ నేర్పుట కాజ్ఞాపించి ఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు ప్రజల కృతజ్ఞతకు పాత్రులయిరి. దీనిపద్ధతికూడ బాగుగనే యున్నది. ప్రాథమిక విద్యయందు దేశ భాషలకు స మానముగ గౌరవ మొసంగబడు చున్నది. కాని సా

తాలూకాలకు పోదగి బాలురలో ఆయా భాగము బా లురు ఈ భాగమునుండి లాభము పొందుచుటచేత గ్రామము దరి ఆ ప్రాథమిక బాలుర పాఠశాలలకు పోవుటచేత దీనికి కారణము. అగ్ర జాతులయి యుండవచ్చును. ... బాలురు పగటి పూట పశువులను కాయు వృత్తిలో నుండు బాలురకొరకు రాత్రి పాఠశాలలేర్పడుచ వలయును. వయస్సు మీరిన వారికొఱకు కూడ తగుపద్ధతి అమలు నందుంచ వలయును. కథలుచెప్పుట, వివిధ విషయము లగూర్చి బోధచేయుటకు బొమ్మలు మొదలగునవి చెప్పుట అవసరము. బరోడావలె నిచట నిర్బంధ ప్రారంభోచిత విద్యావిధానము జారీ చేయుటకు ప్రభుత్వమువారిని కోరవలయును.

పారిశుద్ధ్యము

గ్రామములు చాల అపరిశుభ్రముగ నున్నవి, స్ఫోటకము, కలరా, సామాన్యవ్యాధులు, ప్లేగుకూడ కొన్ని సంవత్సరముల మధ్యనే వ్యాపించుచున్నది. కొన్ని ప్రాంతములలో జ్వరములు వ్యాపించియున్నవి. సుఖవ్యాధులు మున్నగునవి గ్రామములలోకూడ తలచూపుచున్నవి. ప్రసవము, శిశుసంరక్షణము గూర్చి ప్రజలు శ్రద్ధవహించుట చాల ముఖ్యమైయున్నది, పల్లెటూరివారు పారిశుద్ధ్యముగూర్చి శ్రద్ధవహించు టకై వారిని ప్రోత్సహించుటకు పని చేయవలసియున్నది. బొంబాయిలో దవలంబింపబడుచున్న పద్ధతుల పైన నిచట అమలు జరుపవచ్చును.

పంచాయతి పద్ధతి

దక్షిణ హిందూ దేశమున ఒకానొకప్పుడు ప్రాముఖ్యము వహించినట్టియు, ఇచట నాగరికతాభి వృద్ధికి తోడ్పడినట్టియు, పంచాయతి పద్ధతి సంపూ ర్ణముగ నశించి పోయినది. దానిలో గ్రామవాసుల స్థితి సంబంధించి యున్నది. అయినను స్వల్ప కల హముల తీర్పు చెప్పుటకు ఇంకను గ్రామములలో పర స్పర తీర్పు (అపసీ తస్ఫియా) పద్ధతి అమలునందున్న ది. ఇది ఎంతో సాహసమే. ఇచట వ్యాజ్యములు తే ల్చుట వంగదేశమునవలె గాక తప్పుగా నున్నది

(ఇంకా వున్నది)

విశేషములు

ఖైదీల పత్రిక

సేక్ ఫీల్డు ఎండీఖానను ది ఖైది కాలెన్ పత్రిక తీయబడినది. దీనికి ఖైదీలె వ్యాసములు వ్రాయుదురు.

గొప్ప భవనము

మాంటు రేలు నందొక భవనము కట్టుచున్నారు. ఇది బ్రిటిషు రాజ్యములో గొప్ప భవనము. ఈ భవనముయొక్క మొదటి అంతస్తు వైశాల్యము ౧౨ లక్షల చదరపు అడుగులుండునట.

౨౦ సం॥ లకు కార్డు అందినది

ఒకనికి [illegible] లో అతని సోదరుడు వ్రాసిన లేఖ ఈ సంవత్సర మందినట. కార్డు వ్రాసినవాడు చనిపోయి ౧౭ సంవత్సరములయినది

ఎలుకల ఆహారము

ఇంగ్లండునందు ప్రతి సంవత్సరము ఎలుకల్లు ౧౨౦ కోట్ల రూపాయల ఆహారము తినునట

నీరును వేడి చేయుట

జర్మని దేశములో సముద్రము నందలి నీటిని వేడి పరచుటకై విద్యుచ్ఛక్తి తరంగ మొక భాగమున వినియోగింపబడునట. దీనివలన నీరు వేడియగును. శీతాకాలములో ఇదిచాల యుపయోగపడునని తలంచు చున్నారు.

౭౫౦౦౦ రూపాయిలు గ్రామఫోను రికార్డుమాత్రమే

ఇంగ్లాండులో నొక నాటక సమాజమువారు పాడునట్టి పాటను గ్రామఫోను రికార్డుపై తీసియున్నారు. ఆ రికార్డుయొక్క ప్రకృతిమాత్రమే తీసికొనుటకు ౭౫ వేల రూపాయిలు ఖర్చుపెట్టినారట!

౩౦ లక్షల బంగ్లా

ఇంగ్లాండులోని ప్రసిద్ధ పట్టణములో శాస్త్ర బోధ—అనగా రసాయనాది శాస్త్రములు నేర్పుటకై యొక బంగ్లాను ౩౦ లక్షలు ఖర్చుపెట్టినారు. ఇంగ్లీషు వారిలో విజ్ఞాన శాస్త్రముల కెంతగౌరవమున్నదో దీనివలన తెలియుచున్నది.

వుస్కా కాలేజీకి ౩౨ లక్షల రూపాయిలు

లార్డు వి. పి. యను దాతయొక్క యొక నౌకరునకు క్షయ కలిగెను. దాని చికిత్సకై అన్యదేశము లలో సేవింపు చేయవలెనని వినెను. అందుకే ప్రత్యేకముగా హ్యారిసు పట్టణమునకు పోవలెనని తెలిసెను. ఈసంగతిని యతనికి చాల చింతకలిగెను. వెంటనే యొక ప్రత్యేక చికిత్సాలయమును స్థాపించుటకు ౩౨ లక్షల రూపాయిలు దానముచేసెను

నూతన ఇంగ్లీషు డిక్షనరీ

ఇంగ్లీషు భాషయందు నలబై సంవత్సరముల నుండి డిక్షనరీ వ్రాయబడుచున్నది. ఇప్పుడు సంపూర్తి కాగలదు. ఇందుగల విషయము బాహుళ్యము యిదియొక శబ్దము వలన తెలిసికొన వచ్చును. పుట్ (Put) అను శబ్దమునకు గొప్ప సుమారు ౮౦ కాలములు వ్రాయబడి యున్నవట.

రాయల్ కమిషన్ సభ్యులందఱింగ్లీష్ వారే

వివిధ విషయములు

రాయలు కమిషన్

సభ్యుల పేర్లు బుధవారమునాడు సాయంత్రము ప్రకటింపబడినవి. అధ్యక్షుడు రైటు ఆనరబల్ సర్ జాన్ సైమన్ గారు ఎం.పి. సభ్యులు: వైకౌంటు బర్న్‌హాము గారు [illegible] ప్రభువు, గౌ. ఇ. కడొగను ఎం.పి. రైట్ ఆనరబల్ స్టీఫెను వాల్షు ఎం. పి., కర్నలు రైటు ఆనరబల్ జార్జిలేను ఫాక్సుగారు ఎం. పి., మేజరు సి. ఆర్. అట్లీగారు ఎం. పి.

రాజప్రతినిధిగారు రాయలు కమిషను వారి కార్యవిధానమును వివరించుచు ప్రకటన గావించిరి. ఫ్రిబవరి నెలలో కమిషను వచ్చి ప్రారంభ విచారణ సలుపును. మరల అక్టోబరు నెలలో వచ్చి పనిముగించును. కేంద్ర రాష్ట్రీయ శాసన సభల ప్రతినిధులు కమిషను వారికి సలహాల నొసగెదరట. భారతీయులు కమిషనును అంగీకరించకున్నను స్నేహ భావమును ప్రకటించి ఆదరించవలయునని రాజప్రతినిధిగారు కోరుచున్నారు.

కమిషను సభ్యులగూర్చి కొన్ని సంగతులు

అధ్యక్షులగు సర్ జాను సైమను గారు లిబరలు పక్షమునకు చేరినవారు. ప్రఖ్యాతి గాంచిన న్యాయవాదులు. సభ్యులలో వైకౌంటు బర్న్‌హాంగారు కన్సర్వేటివ్ పక్షమునకు చెందినవారు. వీరు డేయిలీ టెలిగ్రాఫ్ పత్రిక యజమానులు. స్ట్రాత్‌కోన ప్రభువు జార్జి కడొగను కర్నలు జార్జిలేన్ ఫాక్సుగారు కన్సర్వేటివ్ పక్షమునకు చెందినవారే. స్టీఫను వాల్షుగారు కార్మిక పక్షమునకు చేరినవారు. వెర్నెంటు హార్ట్‌షార్ను గారు స్వతంత్ర కార్మిక పక్షమునకు చేరినవారు.

భారతీయుల అభిప్రాయము

భారతీయులలో నేపార్టీవారయినను కమిషనును ఆదరించునట్లు గనబడదు. కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీనివాస అయ్యంగారు "బైకాటు" అను సందేశ మొసంగిరి. అన్సారీ డా॥ రాందు ఓబిల్ కా[illegible] కోరుచున్నారు. జస్టిసు సభ్యులు తమ అభిప్రాయము తెలుపలేదు. ఒక లిబరలు పత్రిక మాత్రము కమిషను నాదరించవలయునని లిబరలు సభ్యులను ప్రోత్సహించుచున్నది. కాని నాయకుల కట్టి అభిప్రాయము లేదు. కమిషను సదస్సు భారతీయులను నియమింపక పోవుటకు ఏకారణము హిందూ ముస్లిం తగవు [illegible] మహమ్మదు షాఫీగారు తెలుపుచున్నారు. [illegible] కన్సర్వేటివ్ స్వార్థపరత్వముతో [illegible] కమిషనులని తెలుపుచున్నది. [illegible] అభిప్రాయము లేపటి ఎంగు [illegible] [illegible] సభ్యులగూర్చి సదభిప్రాయము ప్రకటించుచున్నారు. భారతీయులు [illegible] తెల్పుచున్నారు.

జిన్నాగారి అహ్వానము

[illegible] కమిషనుకు [illegible] [illegible] ఆశ్చర్యముగను, [illegible] కేశము [illegible] భారత [illegible] [illegible] అభిప్రాయము తెలి[illegible] విధానమును నిర్ణయించుకొన ప్రయత్నము వారిని ప్రబలముగా [illegible] జిన్నాగారి అలోచన అందరిచేతను బలపరుపబడు చున్నది. ఈ నెల ౧౫ వ తేదిని వివిధపక్షముల నాయకుల సమావేశము సలుప జిన్నాగారు ఆహ్వానములు పంపియున్నారు.

అబ్దుల్ రషీదు

రాజప్రతినిధి గారు ప్రాణదానము గూర్చిన విన్నపమును నిరాకరించిరి. రెండు మూడు రోజులలో నితనికి ఉరితీయబడునని తెలియుచున్నది.

మహాత్ముని

గాంధీ మహాత్ముడు సింహళమునకు బొంబాయిలో స్టీమరు నెక్కి పయన మయ్యెను. శ్రీమతి సి. రాజగోపాలాచార్యులు గారుకూడ వెడలియున్నారు.

నెల్లూరు తుఫాను

తుఫాను వలన ౩౦౦ మంది చనిపోయిరి. కోట్లకొలది రూపాయల నష్టము సంభవించినది. నెల్లూరు పట్టణ మంతయు ధ్వంసమాయెను. గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతములకు నష్టము కలిగినది.

హిందూ మహాసభ కార్యనిర్వాహక సమావేశము

ఢిల్లీ నగరమున ఈ నెల ౫, ౬ తేదులందు సభ పండిత మదన మోహన మాలవ్యాగారి యాజమాన్యమున జరిగినది. అఖిల భారత కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు హిందూ నాయకులను సంప్రదింప ఐకమత్య సభను సమావేశపరచుట అక్రమమునియు గోవధ గూర్చియు, మసీదుల యెదుట వాద్యముల గూర్చియు కాంగ్రెసు సంఘ సమావేశమున ఆలోచింపవలసినదని యు, అఖిల భారత కాంగ్రెసు సంఘము వారు గోవధగూర్చి గావించిన తీర్మానము చాల విషాదజనకమనియు, అది ఇంకను కొట్లాటలను ద్వేషమును వృద్ధిపొందించుననియు, తీర్మానములు గావించబడినవి.

ఐ. సి. యస్. పరీక్షలు

ఈ సంవత్సరము ఇండియన్ సివిలు సర్వీసు పరీక్షలు జనవరి నెలలో ఢిల్లీలో జరుగును. ఈ పరీక్షలో కృతార్థులయినవారు ౫ గురు ప్రోబేషనరులుగా పంపబడెదరు.

సంగ్రామోపద్రవము

ఈ నెల ౨౮ తేది యూరోపు ఖండమున సంగ్రామము జరుగనని పండిత జవహర్లాలు నెహ్రూగారు అభిప్రాయపడుచున్నారు.

తూర్పు ఆఫ్రికా కమిషను

తూర్పు ఆఫ్రికా రాయల్ కమిషను సంఘ భారతీయులెవ్వరు సభ్యులుగ నుండరని రూఢిగ [illegible] చున్నది. ఇదే నిజమైనచో ఆఫ్రికా ఖండమందలి భారతీయులు [illegible] నల్లజెండాలతో స్వాగత [illegible] సంప్రదాయముగ [illegible] [illegible] తీర్మానించుకొనిరి.

[illegible]

[illegible] [illegible]గారు దీర్ఘ[illegible] యిరి

వ్యవసాయ కమిషను

వ్యవసాయ కమిషను ఢిల్లీలో మధ్యమున సంచారము పూర్తి గావించి మహాబలేశ్వరమున నొకమాసము నివసించి నివేదికను తయారు చేయుదురు. సభ్యులు ఇంగ్లాండునకు పోవక మునుపే పని యంతయు పూర్తియగును.

శ్రీనివాసయ్యంగారి యుపన్యాసము

లాహోరు విద్యార్థులనుద్దేశించి శ్రీనివాసయ్యంగారు చాదస్తులు హిందువులు మహమ్మదీయులు గాను వలెనని, సర్వమత ధర్మములను సమానముగా, ఆర్య సమాజము అద్దానిని వెలిచేయుటకు చాల సాయపడెను. మతములన్ని స్వరాజ్యము రాకున్న [illegible] రాయిగా [illegible] చేసి ఏకీభవింప వలెను. మహమ్మదీయులు మహమ్మదీయ రాజ్య స్థాపనారము హిందువులు భయమును మానవలయును. తుర్కీ, ఆఫ్ఘనిస్థానము పెరిషియాలు తమ దేశముల బాగును చూచుకొనుచు భారత దేశమందలి మహమ్మదీయులకు సాయముచేయవు. మహమ్మదీయులు మహమ్మదీయ రాజ్యస్థాపన ప్రయత్నించిన శాంతి యుండదు. ఇరువురు సామరస్యముగ ఉండవలెను. మహమ్మదీయులలో గొప్పవారు స్వరాజ్యమును తాము స్వల్ప సంఖ్యాకులుగ నుందురని భయపడుచున్నారు. హిందువులతో చాల [illegible] జీవించుచున్నారు. వారిని గూర్చి భయమంత అనవసరము సుమీ".

సరోజినీదేవిగారి యుపన్యాసము

అంటరానితనము నాశనమగుటకు తీర్మానము చేయవలెను. దేశమందలి ౫ కోట్ల మంది అంటరాని వారిని నాశనము చెయలేదు ఏ యాచేయును. ఓర్పున్న కష్టములు తెలియుచున్నారు. జనము వారు కాయవలెను. వారిని సంపాదింపవలెను, మన భారతదేశమును ఇతర దేశములకు తేజమునకు ముఖ్యులైనవారు ౫ కోట్ల మంది యున్నారనియు, ఇక మీద వారల నరికి యుంచుటకు వీలు లేదనియు చాటవలెను. తానుకూడ వారికి సాయపడెదనని సెను.

బాలికలకు ౧౪ సంవత్సరములోపు పెండ్లి చేయరాదు

బాలురకు ౧౮ సంవత్సరములోపు బాలికలకు ౧౪ సంవత్సరములోపుగను పెండ్లి చేయరాదని ప్రజాప్రతినిధి సంఘము శాసనము గావించిరి. వివాహానుచిత వయఃపరిమితి ౧౪ అని తీర్మానింపబడెను.

భారత క్రికెటు దళమును ఆస్ట్రేలియా యాహ్వానించుట

ఆస్ట్రేలియా క్రికెటు సంఘము వారు భారత క్రికెటు దళమును ఆస్ట్రేలియాకు ఆహ్వానించి దీని నిర్వహణము అధికారముతో బొంబాయిలో నిర్ణయింపబడెను. ఈ సంఘమువారు ఆస్ట్రేలియావారితో మరల్ను [illegible] క్రికెట్ ఆటగాండ్లు మూలమున [illegible] [illegible]గారు వ్రాసినచో చాల ఉత్సాహమును కనపరచు చున్నారు. ఈ సంవత్సరము వీలుపడ లేదు. ఆ వచ్చే సంవత్సరము పంపబడును.

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సరము

శనివారము

కపట నాటకము

సంస్కరణముల రాయలు కమిషను నాటక ఖేలనమునకు సుమారారు నెలల నుండి ప్రయత్నములు జరుగుచుండెను గత బుధవారము పాత్రధారులును, కథాసారాంశము మును ప్రకటింపబడినది ఇది భారత దేశము లోని అన్ని పక్షముల వారికి నిరుత్సాహము కలిగించినది భారతీయులీ నాటకమునందు పాత్రలు ధరించుటకై యుద్యుక్తులగు చుండిరి కాని తెల్లవారాడు నాటకమునందగు వారికి ప్రాతినిధ్యము దొరుకునా? ఇదియే కారణముగ నిమకొని కొన్ని హైందవ రాజకీయ పార్టీలీనాటక ప్రదర్శనమును వీక్షించుటకు సమ్మతించుటలేదు కొన్ని ఇట్టి ప్రదర్శనములు భారతీయాదర్శములకు భిన్నములని తొలగుటకుద్యమించుచున్నవి. భారతీయులయొక్క నీ నిరాకరణమును ఆంగ్లో హైందవులు చిన్న చూపుతో జూచుచున్నారు. వారీ నాటకమును అన్ని విధముల జయప్రదముగ జరుగుటకు తోడ్పడనున్నారు

రాయలు కమిషను సభ్యుల వివరములు స్థలాంతరమున ముద్రించి యున్నాము అధ్యక్షులగు జాన్ సైమను గారు లిబరలు పక్షమునకు జేరినవారు కనుక లిబరలు పక్షము వారి దృక్పథము భారతీయులలో అధిక సంఖ్యాకులకు గిట్టదనియే చెప్పవచ్చును. సభ్యులలో ముగ్గురు కన్సర్వేటివులు రాజకీయములలో ప్రాత సిద్ధాంతములే వీరి యాదర్శములు గదా! ఇపుడు బ్రిటిషు కన్సర్వేటివ్ ప్రభుత్వమెట్టి అభిప్రాయముతో కమిషను నియమించి యున్నదో దానిని సమర్థించుటకు ఎట్టి కన్సర్వేటివ్ సభ్యులకన్న సమర్థులు వేరొకరుండ జాలరు లేబరు పక్షము వారి ముగ్గురు గలరు కానివారు వేరు వేరు సిద్ధాంతముల నమ్మినవారు. కార్మిక పక్షము వారు కొంత్రెసకును మేలుచేయ దలంచినను వీరిమాట ఇతరసభ్యులు చెల్లనీయరు ముందు కార్మిక ప్రభుత్వము స్థాపించగోరుచున్నట్లు వీరికి గూడ కన్సర్వేటివులతో పాటు ప్రాతినిధ్య మొసంగ బడినది కమిషనునందు పార్లమెంటరీ సభ్యులెట్టి వారున్నను వారు తమ స్వదేశీయులలో అసంఖ్యాకులకు జీవనాధారము గలిగించు చున్నట్టియు వారి పరిశ్రమలను పోషించు చున్నట్టియు, సామ్రాజ్య విస్తీర్ణమునకు తోడ్పడు చున్నట్టియు, భారత దేశమును స్వతంత్ర రాజ్యముగ నొనరించుట కొప్పుకొనరు

ఈ కమిషనునందు భారతీయులకు ప్రాతినిధ్య మొసంగియే యున్నను భారతీయులకు లాభము కలుగకుండెడిది బ్రిటిషువారు భారతీయుల ఇద్దరినో ముగ్గురినో నియమించుచుండిరి వీరుతమ దేశీయుల కనుకూలముగ అభిప్రాయ మిచ్చినను స్వల్పసంఖ్యాకులు Minority గ నుండుటచే గణనీయము గాకుండెడిది ఇదివరకు నియమింప బడిన కమిషనులు మనకు చేసిన ఉపకారము నొసంగుట లేదా?

రాజప్రతినిధి యగు ఇర్విన్ ప్రభువు కమిషనుగూర్చి తెలుపుచు దీర్ఘమగు నొక ప్రకటన గావించిరి అందు వారు భారతీయ సభ్యుల నియమింప కుండుటకు ప్రస్తుత విషమ పరిస్థితులే కారణమని తేటపరచిరి. అయిన భారతీయులీ కమిషనును అంగీకరింప జాలకున్నను స్నేహభావము ప్రకటించి ఆదరింప వలయునని కోరుచున్నారు రాజప్రతినిధుల యొక్కయు, ఇండియా మంత్రుల యొక్కయు తేనెమాటలకు మోసపోవు కాలము గడచిపోయినది ఒక విషయమును అంగీకరించ జాలకున్న దానిగూర్చి స్నేహము ప్రదర్శించుట కెట్లు వీలుకలుగునో ప్రభువు గారికే తెలియును వారి స్వదేశీయులలో నిష్పక్షపాతమగు అభిప్రాయములు వెలువరించుచున్నట్టి కర్నలు వెడ్జివుడ్, పాథిక్ లారెన్సు, సెప్సిలు విస్సిక్, డాక్టరు రూథరుఫోర్డు ప్రతికూలాభిప్రాయ మొసంగు చుండ భారతీయుల నుండి కమిషను విచారణగూర్చి సహకారము కోరుట విచిత్రముగ నున్నది కనుక న్యాయము కలుగని విషయమునకు ఆదరణ యెట్లు కలుగును? కమిషను సభ్యుల నియామకములో కన్సర్వేటివ్ ప్రభుత్వము పొరబడిన దనియే చెప్పవచ్చును కమిషనునందుకొందఱు భారతీయుల నియమించిన ఫలమేమి? మితవాదులు, మహమ్మదీయులు, జస్టిసువాదులు మున్నగువారు కమిషనుగూర్చి యిట్టి నిరసనము జూపకుండువారు స్వరాజ్య పార్టీ వారుకూడ కమిషను కొందరు స్వాతంత్ర్య మిచ్చుటకు సంసిద్ధులుగ నుండిరి వారు తగినన్ని హామీలు చేయుచుండిరి. అట్టితఱి నొక ప్రతివాదము లేచి పోవుచుండెడిది కొంతకాలము హాయిగా జరుగుచుండెడిది పైపార్టీలు విచారణానంతరము వెలువడు రిపోర్టు ఫలితముపై ఉత్సాహ నిరుత్సాహములు ప్రకటించి యుండువారు ప్రభుత్వముగూర్చి యిట్టి నిరాదరణ కలుగకుండెడిది.

హిందూస్థానము బ్రిటిషు భారత దేశమును గూర్చి నిష్పక్షపాత విచారణ గావించవలసి యుండిన పార్లమెంటు సభ్యులు భారతీయులకు బదులు వేరొక దేశమువారిని నియమించి యుండిన బాగుండెడిది. భారతీయులు తమ దేశమున కనుకూలముగా అభిప్రాయ మొసంగెదరనుట నిజమే కాని పార్లమెంటు సభ్యులు తమకనుకూలముగ తీర్మానించరా? అట్టియెడ పక్షపాతము లేదని యెట్లు రుజువుపరచవచ్చును? తమ పూర్వ సిద్ధాంతమున కనుగుణ్యముగ భారతమాత హస్తపాదములకు శృంఖలముల తగిలించుటకిది యొక నూతన ప్రయత్నమనుటలో అభిప్రాయభేదముండ జాలదు దీనికి సంయుక్త భారతము శంఖధ్వాన మొనరించుటయే శ్రేయస్కరము.

పాలకులు పాలితులకు స్వాతంత్ర్య మొసంగుటయందు ప్రపంచమునందు ప్రజాప్రభుత్వమని పేరుగన్న అమెరికాసే ఫిలిప్పైను దీవుల దాస్య శృంఖలముల త్రెంచుటకు యేవో సాకులు చెప్పుచు కాలహరణము చేయుచుండ సామ్రాజ్యవాదులచే అట్టివాక్కులొసంగబడునని ఆశించుట తెలివితక్కువయే భారతజాతి కేవార్తవారయినను స్వరాజ్య మొసంగ జాలరు. అట్టి స్వరాజ్య మొసంగ బడినను భారత దేశము నిలుపుకొన జాలదు. స్వరాజ్య సంపాదనకు స్వశక్తియే ముఖ్యాధారము. ఇట్టి శక్తి ప్రజలలో కలిగించుటకు నాయకులు నిరంతరము పాటుపడవలయును సహాయ నిరాకరణోద్యమము వలన భారత జాతి గాఢనిద్రనుండి మేల్కొనినది. కాని మేల్కొనిన జాతి సక్రమ పద్ధతులపై స్వధర్మమును నిర్వహించుకొనుటకు సంచాలన మవసరమై యున్నది వాగ్జాలము వలన లాభము కలుగజాలదు, స్వరాజ్య ప్రణాళికలు సిద్ధపరచుటలో కార్య సాధన గాంభీర్యము ఈ కపట నాటకమంతయు పోదని భారతజాతి యేకకంఠముగ తీర్మానించి స్వశక్తి సంపాదనము పూర్ణమనస్సుతో చేయుటయే శ్రేయము.

ఉపన్యాసము

ఇంతకు పూర్వము హిందూస్థానములో నొక గవర్నరుగా నుండిన లార్డు మెస్టన్ గారు తన దేశములో బోధించినట్లు మన దేశ విషయమై సెలవిచ్చుచున్నారు. ఇప్పటి రాజకీయ స్వత్వములు హిందూదేశ మెన్నడును నెరుగనివట. ప్రజాపాలనము, సర్వమానవ సామ్యము, అనునట్టి హిందు, మునల్మానుల మతము తెలుగనే తెలుగదట. మానవసంకటములు తగ్గించుట హిందూకర్మ సిద్ధాంతము ప్రకారము పూర్వ సంచితములగుటచే హిందువులచేత నాపనికాదట. క్రైస్తవ సిద్ధాంతములు హిందువుల హృదయమునకు, బుద్ధికి, సూటిగా తగులుకొనునట. మునల్మానులకు "చాలమట్టుకు" ఒప్పిదమగునట. హైందవులు త్వరలో కించి త్ప్రయత్నముచే క్రైస్తవులుగా మార్చివేయ వచ్చునట.

ఇట్టిగదా భావ తరంగములు మన పూర్వపు గవర్నరుగారి బుద్ధిలో విజృంభింప వలయును? వీరికి హిందూమతమున్న నేమిటో మన దేశ మందిన్ని యేండ్లుండినను తెలియక పోయెను. లేక తెలిసినను తప్పుడర్థములు చేయదొడగిరి. హిందూ సిద్ధాంతములలో పురుష ప్రయత్నమనునది పూర్వ సంచితమును గూడ జయించునని బోధించును. మఱియు హిందువు పుట్టుకచేతనే "అహంబ్రహ్మ" యనువాడు. గాని క్రైస్తవుడు పుట్టుకచేత పాపి. ఏలనన వారి ఆదిపురుషులగు ఆదాముఅవ్వలు పతితులై యుండిరి.

హైందవులకు ప్రజాపాలన మెట్టిదో తెలియదట. ఇంగ్లీషువారు మేల్పడకపూర్వమనేక శతాబ్దములవరకు భారతదేశమునన్ని విధముల రాజ్యాంగ పద్ధతులుండెను. ఇంక మానవ సామ్యమనునది తెల్లవారిలో నెంతవరకుండునది పరీక్షింప గోరువారు ఫిలిప్పైన్ ఆఫ్రికా, ఆస్ట్రేలియాయున్నగు స్థలములలో జూడవలెను. విజ్ఞప్తిగుచున్న అమెరికాలో నిప్పటికి నల్లవారికి హక్కులులేవు. నల్లవారికి చిన్నచిన్న తప్పులకుగూడ శరీరముల చర్మము లొలిచి గాల్చుచున్నారు. వీరిబుద్ధి వైశాల్యమును జూడవలయునన నిటీవలనే బైబిలునకు విరుద్ధముగా శాస్త్రబోధచేయకూడదని శాసించిన అమెరికా దేశము యొక్క నాగ్రపు శాసనము జూచిన తెలియును.

ఇంక హిందూస్థానము క్రైస్తవ స్థానము గుట! క్రీస్తు ప్రవక్త తన తండ్రితో నైక్యమైన ౧౯౩౭ సంవత్సరమునుండియే మన దేశమున సెంట్ థామస్ అనునతడు బోధ మొదలు పెట్టెను. నాటినుండి నేటివఱకు ... వందల సంవత్సరములు ... బోధచేసినను మన దేశీయులలో వీరు ... నెక్కువ జనులను తమ వలలోనికి లాగుకొనజాలక పోయిరి. ఇట్టి సందర్భములలో మన గవర్నరుగారి బోధని యొక దివ్యమైన ప్రహసనముగా పరిణమించుచున్నది.



చందాదారులు గమనింపుడు

కొందఱు పత్రికను వీ, పీ, పంపువరకూ రకుండి వీ. పి. వచ్చినపిమ్మట త్రిప్పివేయుచున్నారు. మొదలే తెల్పిన మాకు నష్టము మిగిలిపోవును.

కొందఱు తాముజాబులు వ్రాసినవారి విలాసము (పత్తా) వ్రాయుటలేదు. ఒకరు "బిజ్జల రామిరెడ్డి" అని మాత్రమే వ్రాసి జాబుఅంతయు చిక్కు అక్షరములతో వ్రాసినారు. ఒకరు తమ అడ్రెసును సరి చేయుమని వ్రాసినారు కాని తమ పేరుమాత్రము వ్రాసి తమ పూర్వపు అడ్రెసును వ్రాయలేదు. ఈ దేశములో అనేకులు తమ విలాసములు వ్రాయకుండ జాబులువ్రాసి తమచే వ్రాలుకూడ గుర్తు పట్టకుండ చేయుచున్నారు. దయచేసి చందాదారులుగాని యితరులుగాని తమ యుత్తరములందు విశదముగా తమపేరు విలాసము వ్రాయకున్న మేము వానిపై చర్యపుచ్చుకొనము.

(గో. ప. వ్య)

శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి యుత్సవము

(ఒక ప్రేక్షకుడు)

హైదరాబాదు పాతనారధి గల్లీలో శ్రీ విఠలేశ్వర స్వామి వారి యుత్సవము గడచిన కార్తీక శు॥ ౧౪ సోమవారము రాత్రి యత్యంతవైభవముగా జరుపబడినది. దేవాలయ మంతయు ... లతో శృంగారింపబడియుండెను. ఆరోజు ... గోపాలకాల్వ మరియు పేదలకు అన్నదానము జరిగినది. శ్రీవారిసేవ భజన యుక్తముగా యూరేగించిన పిదప ౧౦ గంటలనుండి సుమారు ౨ గంటలవరకు ఒకట్టు రవివామలగు యాదవ బాలురచే శ్రీకృష్ణుని లీలాభినయము భక్తి పురస్సరముగా జరుపబడినది. బాలురను యింత చక్కగా తయారుజేసిన శ్రీ జి. శ్రీరాములు, పరదరాజులు నారిదాసు గార్లెంతయూ ప్రశంస నీయులు. పలుతావులందీ బాలురు తమ యద్భుత ప్రదర్శనములు సలుపుచు లోకులలో భక్తిభావములు కలుగజేయు యాదవకౌశలము కలిగించిన యాదవ సంఘమువారు ధన్యులు.

క్వాడ్రాంగులర్ ఫైనల్

క్వాడ్రాంగులర్ క్రికెట్ ఫైనలు. మహమ్మదీయ, పారసీ జట్లుమధ్య నిన్నటి దినము అరంభమయ్యెను. అటుని చట్టీలాదిన మొదల మహమ్మదీయ జట్టు గెలుపునందున్నదని తెల్పుచున్నను. క్వార్టర్ మహమ్మదహుసేన్ గారి యాట యత్యుత్కృష్టముగా నుండుటవల్ల వారికి నైపుణ్య పతకము Championship Medal దొరకునని తెలియుచున్నది.

ప్లేగు రిపోర్టు

సికింద్రాబాదునందు నవంబరు ౯ వ తేదీ ౧౩ గురు వ్యాధిగ్రస్తులయి, ... గురు మరణించిరి. ఇంతవఱకు ... గురికి టీకాలు వేయబడినవి.

హైదరాబాదునందు ... గురు వ్యాధిగ్రస్తులయి ౧ మరణించెను. వీధుల పేర్లు: హుస్సేన్ ... బిల్లా ..., బ్రాహ్మణవీధి, మడీపటాను.

నిజాం ప్రభువు అనుమతి వర్ధించుట

మహాఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారు ఉస్మానియా జనరలు ఆసుపత్రికి అతి యాత్ జాతిలకు నవాబు తకీయాసుజంగు బహద్దరుకు శస్త్రచికిత్స చేయుమంపఁగ వెడలిరి. డాక్టరు అల్. ఎమ్. కూర్లావాలాగారికి, డాక్టరు సూర్య నారాయణ స్వామి నాయుడు గారును, నవాబు అదనాన్ యార్ జంగు బహద్దరును సహాయ పడిరి. శస్త్రచికిత్స అతి సమర్థతతో చేయబడినది. నిజాముగారు దీనికి సంతసించిరి. నవాబు సాహెబ్ ఆరోగ్యము పొందుచున్నారు.

రాజా ధనరాజ గిర్జిగారు

వీరు మంగళవారమువాడు జాం నగరుకు జాం సాహెబుగారు ఆహ్వానించి నందున వెడలియున్నారు.

సరోజినీ దేవిగారు

శ్రీమతి సరోజినీ దేవిగారు గురువారమునాడు బొంబాయికి వెడలిరి. మా ప్రతినిధి వారును కమిషనుగూర్చి వారి అభిప్రాయమడుగ దేవిగారు తెలుపుటను నిరాకరించిరి. అస్వస్థగ నుండుటచే అభిప్రాయ మొసంగ జాలమని తెలిపిరి.

పట్టప్రదానోత్సవము

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవము ఈ నెల చివరవారమున జరుగునని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు

గాంధీరాణి ప్రస్తి

వ్యవసాయ శాఖవారు ఈ దినము ప్రస్తి కొని సేద్యగాండ్రకు కిమ్మటక్రై రు॥ ౩౭౫౦౦౦ లు అంగీకరించిరి.

శాసన సభ సభ్యులు

నవాబు ముష్తాకు జంగు బహద్దరు, నవాబు మీరు హైదరలీ ఖాన్ సాహెబ్ బాహదూరులు శాసన సభ సభ్యులుగా రెండు సంవత్సరములకొరకు అజూరు ౧౭ తేది నుండి నియమింప బడిరి.

తాళ సప్తాహము

రావు మందిరమునందు ... సప్తాహమునకు మహారాజా బహద్దురు ... ప్రతినిత్యము అన్నదానము జరిగెను. నేడు సప్తాహము సమాప్తమగును.

గ్రామ సమాచారములు

శ్రీ సిద్ధమల్లేశ్వర గ్రంథాలయము

రేమిడిచర్ల

ఈ గ్రంథాలయము ౧౯౨౩వ సంవత్సరమున స్థాపింపబడినది. అప్పటినుండియు సుమారు ౧౦ సంవత్సరములవరకు ఉన్నతస్థితి కెక్కినది. ఆదినములలో ఈ గ్రామమందు భాషాభిమానుల సంఖ్య యెక్కువగానుండెను. కాని రానురాను కొందరు భాషాభిమానులు పరలోకగతులైరి. అప్పటినుండియు భాషానిలయముయొక్క కళ తొలంగినది. ప్రధానకర్తలు యీ భాషాభివృద్ధికై ప్రతిదినము నిద్ర పోవుచు, కేటకములను పట్టుకొనుటయందుగల శ్రద్ధతో రాత్రింబవలు పోషించిరి. అట్టివారి విషయము బహు ప్రశంసనీయము. అయినప్పటికిని ముఖ్యకర్తలు చేసిన ఉపకారము అంతయు మరపోకముందే మరికొందరు దానికితోడుగా సహాయముచేసిరేని అభివృద్ధిలోనికి రాగలదని నమ్ముచున్నాము. ప్రస్తుతము ఈ గ్రంథాలయమునందు ౧౪౧ సంస్కృతగ్రంథములు ౪౩౭ పద్యకావ్యములును, ౧౨౪ గద్యకావ్యములును ౧౪౫ నవలలు, ౫౫ జీవితచరిత్రలు ౧౩౦ నాటకములు ౭౫ వైద్యగ్రంథములు ౩౬౫ వివిధములు, ౭౪ శతకములు, ౫౦ ధర్మప్రకృతిశాస్త్రములు ౧౭ నిఘంటువులు కలవు. మొత్తము ౧౩౦౬ గ్రంథములుకలవు. మరియు గోలకొండపత్రిక, తెనుగుపత్రిక, సుజాత మాత్రము వచ్చుచున్నవి. బహుకాలదినములలోనే మరికొన్ని పత్రికలు రాగలవు. ఈ గ్రంథాలయముయొక్క చందాతో మరియొక గృహమునుకొని దానిని పాఠశాలకు నెలకు ౫ రూపాయల చొప్పున అద్దెకు యిచ్చి ఆదెబ్బవల్ల గ్రంథాలయపు ఖర్చును పూడ్చుచున్నారు. భగవదనుగ్రహమువల్ల యీ గ్రంథాలయము ఉన్నతస్థితికెక్కి మనుష్యుల ఆనందింప జేయగలదని నమ్ముచున్నాము.

ఇట్లు
ఒక దీనవిద్యార్థి

ముఖేడు (నాందేడు)

(విలేఖరి)

దీపావళి

ఈ దీపావళి యుత్సవములో మహారాష్ట్రభాగమునగల యాచారము వేరుగానున్నది. నరకచతుర్దశ్యారంభమునుండి తదియవఱకు నిత్యము ప్రభాతవేళ అభ్యంగనస్నాన మాచరింపజేసి ఏడు ఘంటలకు అనేక చిత్రవిచిత్ర ఫలహారముల భుజింపజేసెదరు. పాద్యమి నాడు తదియ వఱకు "ఫాళ్ళాషిఫారి భాసేకేలి" యని తెండలు తెండలుగా బయలుదేరి ప్రతి గృహమున కేగుదురు. ప్రతియింటను భోగము మేళము, తైతక్కల గమ్మత్తు, ఢంకా ... చిత్రమే గాంచగలరు ప్రతి భోగము మేళమువారికిని సుమారు ఇరువదిరూపాయల యాదాయము గలదు. ఇది పాటింపదగిన యాచారము గాదు.

సంస్థ

గోరక్షణ సంఘ వార్షికోత్సవ మీనెలలో జరిగెను. ఈ సంవత్సరము పెట్టెలిచ్చిన గోవులలోని ఆదాయము రు ౬౫–౧౦–౯ ఇతర చందాలు వసూలు ఇప్పుడు నిలువ ఒక వేయి రూపాయలు కలవు. గోవులు (౫౩) ఆవు ఎద్దులు (౨౭) ఇతరి లెక్కలు వ్యయము పోయినవి పూర్తి కొంతే. ఇప్పటికి గోవులలో ౨–౩ మాత్రమే కటికవారి వద్దనుండి కొనినవి మిగతవి మేము సాకలేమని ఇచ్చిన వచ్చినవి.

మృత్యువు

ఒక జంగము స్త్రీ తంగెళ్ళ పెంచెను. అది ప్రతి చేనులో ప్రతి బాగుచేయుటకుపోగా ఒక సర్పము పసిగట్టుకొనుచు పైబడి కరచి అతిత్వరగమనమున మాయమయ్యెను. వెంటనే గ్రామములోనికి వచ్చెను. దయాళువులైన యూనాని వైద్యులు గూడ వచ్చి మందిచ్చిరి ప్రధానోపాధ్యాయులుగూడ చికిత్సచేసిరి కాని ఫలములేక పోయెను. ఇచట నల్లమట్టియుంటచే పాములు తిరుగుచుండునని లోకులభావన— ఇచటికన్న దీని తాలూకాస్థానమైన ఖమ్మంనారున పాము లధికము, "పాముకాటు" యను ఉర్దూన ఇచటియూనాని వైద్యులొక గ్రంథము వ్రాసిరి. కావలసినవారు తెప్పించుకొనవలెను.

పుర పారిశుద్ధ్యము

ఇచట పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్వాధీనమునకు ఇచ్చినవాడి నుండి బాగుగ జరుగుచున్నది. పౌరులు పాటలు పాడుచున్నారు.

నల్లగొండ

౧

(స్వకీయ విలేఖరి)

హార్మోని యష్టావధానము

జగ్గయ్యపేట వాస్తవ్యులగు సంపన్నులగు శ్రీనివాసాచార్యుల వారిచ్చట వారమునుండి హార్మోని యష్టావధానము చేయుచున్నారు. వీరు హార్మోనియమును ఎనిమిది విధములుగ వాయింతురు, ఇందులో (౧) హార్మోనియమును బోర్ల వేసి, తాను వెలుకల పరుండుకొని వాయించుట (౨) హార్మోనియము, తబలా తాళము, చీకటి గదిలో చేతులు కట్టుకొని, ఈయుడు వాయిద్యములను పాటపాడుచు ఒకేసారి వాయించుట ఈ రెండుపనులు మిక్కిలి ప్రశంసాపాత్రములై యున్నవి. వీరు నవయువ్వనులయ్యు, వీరి కృషి శ్లాఘాపాత్రమగుచున్నది.

అస్పృశ్యుల క్రీస్తుమతావలంబనము

నల్లగొండ తాలూకాలోని కొందరి అస్పృశ్యులను క్రైస్తవ మత బోధకులు తమ మతములో గలుపుకొనినారు. వీరికి జ్ఞాన స్నానము (Baptism) గతసోమవారమునాడు జరిగినది. ఈ సంస్కారము బొందినవారి సంఖ్య ౧౨ యని తెలిసినది. అనగా ప్రపంచమందుగల హిందువుల సంఖ్యలో ౧౨ గురు తగ్గినారని యర్థము.

వర్షము

బుధ బేస్తవారములలో (౨౪–౨౫ ఆగస్టు) మాడించుల వర్షము కురిసినది.

'మునుగోడు' అల్లరులు

దేవతావిగ్రహము నపవిత్రముచేసినందులకు ౧ రూపా యిమ్మ త్రిమేజర్మానా

ఇటీవల హిందువుల జన్మాష్టమి సందర్భమున మునుగోడుయందలి ఆంజనేయుల దేవాలయములోనున్న విగ్రహముపైన మహమ్మదీయులు ఉమ్మివేయుటచే హిందువులు వారిని నేరస్థులని నిర్ణయించుచు మున్సిఫీలో వ్యాజ్యము చేసియుండిరి. యిప్పుడు తీర్మానింపబడి నేరస్థులలో ప్రతి వ్యక్తికి ఒక్క రూపాయి చొప్పున జుర్మానా విధింపబడినది!!

ఆంధ్రసరస్వతీనిలయ గ్రంథాలయము

ఇదివరకున్న ఆర్య ఇల్లందువారి యింటినుండి మరియొక మార్గ యింటిలో ఆంధ్రసరస్వతీనిలయ గ్రంథాలయము ౧౫–౨–౩౪ తారీఖున మార్పబడినది.

ఉప్పల

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

గత బుధ గురువారములందు (అనగా ఆగస్టు ౨౪–౨౫ తేదులందు) ఆకాశమున మేఘములు క్రమ్మి అకాల వర్షము కురిసినది ఈ వర్షము పంటలకు నష్టదాయకమని పలువురు భీతాహముతో నుండిరి. కాని దైవానుగ్రహము వల్ల నాల్గు దినములనుండి వర్షములు కురియుట లేదు కృషీవలులు పంటలను తమ తమ గృహములకు చేర్చుకొనుచున్నారు. అక్కడక్కడ వరికోత లారంభమైనవి. సుమారు పదునైదు దినములలో వరి పైరంతయు కోయబడునని బహుజనాభిప్రాయము.

గిరని

చాల దినములనుండి ఇచ్చటి గిరనియందు పని యేమియు జరుగుట లేకుండెను. సుమారు వారము దినములనుండి దీనియందు ప్రతి దినము ప్రతి దినము పనిచేయుచున్నారు. ప్రతిదినము ప్రతి విరివిగా దీనియందు మున్నది. వరికోతలైన పిమ్మట బియ్యమును గూడ సిద్ధము చేయుదురని తెలియుచున్నది.

రాకపోకలు

ఆగస్టు ౨౫వ తేది గురువారమునాటి ఉదయము బండిలో తెలంగాణా ప్రాంతాధికారులు కొన్ని మండలాధికారుల యుక్తము అసిఫాబాదనోయను స్టేషను వరకు వెడలి రాత్రి బండియందు తమ స్వస్థానమునకు ఓరుగల్లుకు అనుచరులతో సహా తిరిగి వెడలిరి. ఈ స్టేషనుపై హుజూరాబాద తాలూకా తహసీలుదారు సా॥ గారు పై అధికారులను కలిసికొని బ్యాండు వాయిద్యములతో పుష్పమాలాలంకృతులుగ నొనర్చిరి.

కమలాపురము: సప్తాహము

బహుళ సత్కార్య ధురంధరులగు బ్ర. శ్రీ రాపాకరావు కృష్ణయ్యగారు ప్రతి సంవత్సర కార్తిక శు॥ ౧ నుండి సప్తాహము ప్రారంభించి యున్నారు. ప్రతిదినము ఈ సందర్భమున భజన, అన్నదానము జరుగుచున్నది. ఈ సత్కార్యము నిర్విఘ్నముగా నెరవేరు గాక!

స్కూలువిద్యార్థుల సమ్మె, మంథెన

(ఒక విలేఖరి)

మంథెన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీతివిరుద్ధముగ మెలంగుటచే విద్యార్థులు పాఠశాలకు పోవుట మానుకొనిరి. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తలిదండ్రుల నాహ్వానించి సభజరిపి తాము నిర్దోషులమనియు, మనసా వాచా కర్మలలో తాము విద్యార్థుల మేలు గోరుచున్నామనియు తెలిపిరి. మాసివ [illegible] సభజరిగె అందు విద్యార్థులకు బడిశిక్షను, [illegible] విద్యార్థి నమ్ముచున్నవాని [illegible] తలిదండ్రులు [illegible] ప్రధానోపాధ్యాయులు [illegible] గా నిర్దోషమని ఒప్పుకొనిరి. ఇప్పుడు విద్యార్థులు పాఠశాలకు పోవుచున్నారు. [illegible] యము సాగింపవచ్చునుగదా?

సర్ జగదీశ చంద్రుని ఉపన్యాసములు

అగోచరమగు వెలుగు

„ప్రపంచమంతట యశోవిరాజమానులైనట్టియు, పదార్థ విజ్ఞాన దేహధర్మ భౌతిక, రసాయన శాస్త్రము లందు ప్రతిభాశాలిత్వ ప్రకర్ష గలవారును, భూరుహముల జీవతత్త్వ సిద్ధాంతముల కనిపెట్టి ఉపజ్ఞ పటిమ ధనులచే పాశ్చాత్య ప్రపంచమును దిగ్భ్రమ నొందించి నట్టి ప్రఖ్యాత భారతీయుడునగు శ్రీయుత సర్. జగదీశ చంద్రబోసుగారు నిన్నటి దినమున చన్నపురి విక్టోరియా పురమందిరమున „కంటి కగపడని వెలుగు” అను విషయమునుగూర్చి తమ యాత్రా సాహోద్యమగ ఉపన్యాసము గావించిరి.

„అతి ప్రాచీనమును, సుప్రసిద్ధము నగు ఏదేశముయొక్క ఋషులు, ఆదర్శము లెట్లు ఐక్యమై యున్నవో నేను తెలిసికొన గలుగుచున్నాను.” మానవులందరును సర్వత్ర అన్యోన్య సూత్రముచే బంధితులై యున్నారని సాక్ష్యమిచ్చుట నాకు బోధించుచున్నది. భారతవర్షము తన జ్ఞాన భాండారమును సర్వ మానవసేవయందు వినియోగించుట కంటెను ఉత్తమమును, ఉన్నతమును నగు పరమ ప్రయోజనము మరొకటి కన్పించుట లేదు.

జర్మను శాస్త్రజ్ఞుడగు హెర్ట్జు గారు కనిపెట్టిన విద్యుత్తరంగములు చాల పొడవై యుండి, మూల మూలలకు వలయములుగ వ్యాపించినందున అన్యశక్తిమగు తేజో తరంగముల విషయమునందెట్టి ప్రత్యక్ష ఫలితమును కలిగి యుండదేమో. ఒక అంగుళమునందు ఐదింట ఒక పరిమాణముగల హ్రస్వతరంగములనే కనిపెట్టుట వలన అనేక సమస్యలను జయప్రదముగ పరిష్కరింప సాధ్యమైనది.

విద్యున్నేత్రము

అగోచరమగు వెలుగును కాంచగల సూక్ష్మమగు చక్షురింద్రియమును నిర్మించుటయే ఈవిషయము నందెల్లను మిగుల కష్టమగు పనియై యున్నది. సామాన్య మానవుని అక్షికము (కంటిగుడ్డునందున్న అద్దము) [illegible] ప్రకాశ మానమగు వేడిమిని గాని, తీగెలులేని తరంగములను గాని గాంచజాలదు. ఈమానవ నేత్రముకంటె సూక్ష్మగ్రాహియగు మరొక నేత్రమును సృజింప సాధ్యమగునా! అనంతమగు గగనమందలి ప్రతిమా కిరణములను కనిపెట్టగల అట్టి నేత్రమును „గలేనా” యను ఖనిజ లోహమునుండి నేను నిర్మింప జాలితిని. దానిముందు మన నేత్రమెంతటి యసమర్థమైనదో నిదర్శన పూర్వకముగనే చూపెట్టజాలుదును. అతి తీక్ష్ణమగు అదృశ్య తేజమునుండి మన దృష్టిని సంరక్షించుటకై నానావిధ ఛాయ మందలి [illegible], దాని ప్రాగల్భ్యతను మనము తెలిసి గ్రహింప జాలము.

కంటికగపడని వెలుగును, అన్యద్రవ్యముగనుండు పదార్థముల ద్వారా విద్యుత్కిరణము [illegible] ప్రసరించును. [illegible]

తర్మలీనుల ద్వారా (tourmalines) విద్యుత్కిరణము సంపూర్ణముగ ప్రభావితముగ [illegible] గలుగజేయుట సాధ్యమైనది. „టూర్మలైన్” పుస్తకము ద్వారా ఎట్టివి గాని కాంతిని ప్రసరింప చేయజాలకుండెను. సరియగు దృష్టితో, గమనించగ [illegible] పుస్తకమును సరియగు రీతియందు పట్టుకొనిన కాంతిని ప్రసరింపక అపచ్ఛాదమై యున్నది. కాని దీనిని సరియగు కోణమునందు పట్టుకొనిన కాంతి ప్రసరించుచున్నది.

జ్ఞానాభివృద్ధి-ప్రభుత్వధర్మము

ఒక మనుజునకును, వేరొకనికి గల ఈ విభేదములు, భిన్నాభిప్రాయములు గవర్నరు తన ప్రజల యభిప్రాయముల గ్రహింప కుండుటయు, ప్రజలు గవర్నరుల యభిప్రాయముల తెలిసికొనజాల కుండుటయు వీని కంతటికిని లోపము మన యందుగాని, పదార్థముల యందుగాని లేదు. దృక్పథము సరియైనది గానందుననే ఇట్టి విపర్యయములు సంభవించుచున్నవి. దృక్పథము సరియైనదగునో ఎట్టి చిక్కులుండునో తెలియును. నేను ముఖ్యముగ చెప్పబోవున దేమనగ మనమెల్లర మభిలషించెడి ఈ యాదర్శమును గవర్నరులు తెలిసికొందురని యాశించుచున్నాను. మానవుని ఊహాపోహలను, ఉపజ్ఞను, ఉత్తమ భావములను ప్రోత్సహించని యాస్థానమెట్టిదైనను పరిపూర్ణత్వము నందజాలదు. విక్రమాదిత్యుని యాస్థానము నలంకరించిన నవరత్నములులేక ఏ యాస్థానముగాని సర్వాంగ శోభితమై, సమగ్రమై యుండజాలదని నా దృఢాభిప్రాయము. మానవుని మనోబుద్ధుల నభివృద్ధి చేయుటయే పరిపాలకుల ఉత్తమ ధర్మము. జ్ఞానాభివృద్ధికి ప్రోత్సాహ మొసంగుట కంటెను ఉత్తమ కార్యమును దేనిని చేయజాలరు. అందుచే విద్యాశాఖ తమ చేతులనుండి తొలగించి ఇతరుల పరము ప్రజామంత్రి శాఖగ చేయరాదు.

„వెలుగనెడి మహార్ణవమందు గ్రుడ్డివాడను”

ఈ యంత్రముయొక్క తీగను శాక్తి [illegible] మాత్రముచే సెకండునకు 9,00,000 లక్షలమార్లు విద్యుత్తరంగము ఊగుచున్నది. మరియొక విధమగు యంత్రమునందు ఒకొక్క సెకండుకు మరియొక విధమగు అలలు కలుగును. ఇట్టి విద్యుత్తరంగము చేయు లక్షల కోట్ల అద్భుతములగు మనము నివసించెడి ఈ మండలమును [illegible] మన చీమ [illegible] కోరుచుంటిని? ఈ తరంగములను గ్రహింపగల [illegible] గ్రహించుటకు ఇంకను వృద్ధియైనచో మన నేత్రములు [illegible] ఎర్రని ప్రకాశ వంతమగు వెలుగు ప్రకాశమును మనకు గోచరమగుచు, దీనినుండి మనకు తెలియనగు కొలది రంగులు సెకండుకు 400 బిలియనులు 600 ల నూరు కోట్లమార్లు తరంగములయొక్క చలనశక్తి యందిమిడి యున్నది. ఇంకను ఎక్కువ శక్తితో తరంగములను గలిగిన మొదటిదైన మన యింద్రియములు వానిని గ్రహింపజాలవు.

అందువలన మనజ్ఞానము ఇకపైకి పోజాలదు. అల్ప కాల మాత్రమే యుండెడి ఈదివ్యకాంతికి పిమ్మట ఎడతెగని అంధకారము వ్యాపించును. విశాలమగు వెలుగనెడి సముద్రములో పరిపూర్ణముగ గ్రుడ్డివారమై యున్నాము. మనకంటికి గోచరమగు అల్పప్రకృతి, అదృశ్యమగు దానితో పోల్చిన అత్యల్పము. నాశాస్త్ర పరిశోధనలలో స్వల్ప క్రమము చేయుగా చేయుగా జడ ప్రకృతికిని చైతన్య సహితమైన శారీరక తత్త్వమునకు నడుమ [illegible] వ్యత్యాస విభేదములను క్రమేణ అదృశ్యమై చేతనా చేతనములేక [illegible] సామాన్యముగా జడ ప్రకృతి యని భావింపబడునది యాంత్రికము నిర్జీవము మాత్రము కాదని తేలుపడినది. [illegible] అసంఖ్యాక భిన్న శక్తులయొక్క సమ్మేళనా ప్రభావమే యని తెలిసినది. సర్వ విశ్వ వ్యాప్తమైన పరమాణు మాత్రాన [illegible] లోహము, వృక్షము, జీవజంతువు సమానముగా ఏక శ్రుతిలో యనుకంపించుచున్నవని బోధపడినది. ఈవిధముగా మన దృక్పథము వైశాల్యము నొందినది. అనంత విశ్వమునందు సర్వాంతర్వ్యాప్తమైన నియమైక్యమిప్పుడు తేటతెల్లమై జ్ఞాననేత్రము తెరువబడినది. అనంతాకాశమందు సంచరించుచున్న యీ భూగోళములన్నియు యగాధమైన పూర్వచరిత్ర సంకలితము లనియు కేవల మృత్పిండములు కావనియు విశ్వ పరిణామమందు కర్మ పరిపాకంబులు నూతన జీవవికాసము నంద గలవనియు వ్యక్తమగు చున్నది.

యువకులకు హెచ్చరిక

భారతీయులలో విభేదముల గల్పించి ఒకరి నుండి మరియొకరిని విడదీయుటకై ఇటీవల కొన్ని ప్రయత్నములు జరుగుచున్న ప్రయత్నముల గాంచినపుడు చాల విచారము కలుగుచున్నది. ఇట్టి విభేద భావము కంటె, భారత జాతి యభివృద్ధికి భంగ కరమగునది మరియొకటి లేదు. వేర్వేరుగనుండి మనము మన ఆదర్శమును సాధింపలేము. మనలో కొందరు తమకు మాత్రము స్వాతంత్ర్యమును సంపాదించుకొనుటతో నూరకొనరాదు. సోదర దేశీయుల స్వాతంత్ర్యమును సాధించుటను గూడ ప్రయత్నింప వలెను. నేను పంజాబీలు, మేము బెంగాలీలు, ఇంకొకరు మదరాసీలు అను భేద భావము యున్నంత వరకు భారత దేశమునకు ముక్తిలేదు. మన మందరము ఒక భారతమాత [illegible] ఇట్టి భేదభావము జాతీయ జీవితమును [illegible] ఇట్టి భేద [illegible] మరియొక విధమగు భావ దాస్యమునకు కారణ మగుచున్నది. [illegible] మహాత్మ [illegible] గాంధి గొప్ప, టాగూరు గొప్ప అని చర్చించుట పరిహాస్యము. ఇట్టి భావదాస్యము [illegible] గాంధి చేయజాలని పనిని టాగూరు చేయుచున్నారు. టాగూరు చేయజాలని పనిని గాంధి చేయుచున్నారు. భారత జాతీయ జీవితమునకు, ఈ ఇరువురు పరస్పర

...కారములుకావి, విభూతికములు గాన్ని, పరస్పర గౌరవ భావము, అన్యోన్య భావములే, భారతజాతిని చిరస్థిర మొనర్చును.

కలకత్తాయందలి వృక్షశాస్త్ర పరిశోధ నాలయమును గురించి ఒకమాట చెప్పదలచితిని. దానిని "బోసుపరిశోధ నాలయము" అని పిలువవద్దు "భారత పరిశోధ నాలయము" అని పిలువుడు. ఆధునిక విజ్ఞానాభివృద్ధియందు భారత దేశమే ఇతర దేశములకన్న వెనుకబడెను. ఆధునిక విజ్ఞానమునందు గూడ భారతదేశము ప్రపంచమునకు మార్గ దర్శకత్వము వహింపగలదని నిరూపింప వలసిన భారము, భారతీయ యువకులపై గలదు. ఈ విషయమున భారతీయులకే మాత్రమును జంక నవసరములేదు. నే నిటీవల గావించిన పరిశోధనలను ప్రదర్శించుటకు తయారు చేయబడిన, మహా సున్నితమగు యంత్రము కలకత్తాయందలి పరిశోధ నాలయమున, పనిచేయుచున్న భారతీయుల చేతనే తయారు చేయబడెను. అట్టి సున్నితమగు యంత్రములను గాంచి, అమెరికా, ఇంగ్లండు దేశములందును, పేరెక్కిన, యంత్ర నిర్మాతలు ఆశ్చర్యము నందిరి. (ఆంధ్ర)

నీలుసత్యాగ్రహము

మహాత్ముని ప్రధాన వ్యాసము

లోకమాన్యుడు నాలుగు చిన్నమాటలతో మనకు సందేశము నొసగెను.

"స్వరాజ్యము మనజన్మహక్కు" అనునదియే ఆసందేశము. భగవంతుడున్నాడని నమ్మజాలనివారు కొందరటుల నున్నారో స్వరాజ్యము మనజన్మహక్కు అని నమ్మజాలనివారు గూడ కొందరటులే యున్నారు. ఈ సంశయాత్ములను తప్పక వదలవలెనని మనకు జ్ఞాపకము చేయదగిన విషయములు పెక్కులు జరిగియే యున్నవి. ఇటీవల చెన్నపురి శాసన సభలో నీలు సత్యాగ్రహమునుగూర్చి జరిగినచర్చ మరియొకసారి మరింత తీవ్రముగ మనకు జ్ఞాపకము చేయుచున్నది. నీలు శిలావిగ్రహమును తొలగింపవలెనను అపకార విరహితమగు తీర్మానమునకు అధిక సంఖ్యాకులు ప్రతికూలురుగా నుండుటచే నది వీగిపోయినది. భారతీయ సభ్యులలో ప్రధానులు తప్ప తక్కిన వారందరును గూడ ప్రతికూలముగానే ఓటునిచ్చిరి. స్వరాజ్యాభిలాష కలిగియుండుటకును స్వరాజ్య[illegible] గొప్ప భేదమున్నదని దీనివలన స్పష్టమగుచున్నది. స్వరాజ్య ప్రాప్తి అలక్ష్యముగా నుండుటకు పాలకులగు ఆంగ్లేయుల పట్టుదలకంటె భారతీయులు దాని ఆవశ్యకతను గుర్తించి పనిచేయ మిన్నకుండుటయే ముఖ్యకారణమని యీ చర్చవలన మరియొక సారి స్పష్టముగా మనము గ్రహింపగల్గుచున్నాము. నీలుసత్యాగ్రహము స్వరాజ్య సంపాదనమునకొక సాధనముగా నే నెంచుచున్నాను. నా అభిప్రాయము నీలు స్మారక చిహ్నము మన దాస్యమును స్మరణకు తెచ్చునట్టి వానిలో నొకటి. ఇట్టి చిహ్నములన్నిటిని ఆత్మ గౌరవముకొరకు నిర్మూలించుటవసరమనియే నేను నమ్మెదను. దీనివలన సత్యాగ్రహులకు కలుగునట్టి యెట్టి బాధయు లేకపైన నేను గాన దనికి బలమధికమగుచున్నది. ఆత్మగౌరవమును నిలుపుకొనుటకు కొట్లాడిరి భారతీయులు సర్వ సమర్పణ మొనరించుటకు సిద్ధపడినచో అపుడే స్వరాజ్యము సులభముగా లభింపగలదు. బ్రిటిషు వారి (యూనియను జాకు) మనకొనర్చిన అవమానమును కలిగించినచో అది తనకు చేయబడిన అవమానమనియే భావించి దానిని తొలగించుటకు ప్రాణముల నర్పించుటకు గూడ ప్రతి ఆంగ్లేయుడును వెనుదీయకుండుట కేమి కారణము? ఆ భావము నిరసింపదగినదియును అవమానించ దగినదియును కాదు. ప్రతీకార మొనరించుటకు వారు కిరాతకృత్యములనే తరచుగా నొనరించెదరను మాట నిశ్చయమేగాని యిట్టి ఈ దేశాభిమానమును వారు వృద్ధి నొందించనిచో వారికి జాతీయ దార్ఢ్యమే అంతరించును. జాతీయ గౌరవముకొరకు సర్వసమర్పణ మొనరింపగల శక్తినిగూడ వారు గోల్పోయెదరు. అటులనే మన జన్మహక్కును మనము గుర్తింపగలిగినచో మనజాతికి అవమానకరమగు స్మారక చిహ్నమును నిర్మూలించుటకు మన యువకులు ప్రయత్నించుచున్నందులకు మనము గర్వపడవలసినదే యుందును. శాసన సభ్యులలో పలువురకు జన్మహక్కునందు విశ్వాసమును యువకుల దేశభక్తికి గర్వమునుగూడ లేకపోయెనని చర్చవలన స్పష్టమైనది. ఆ యువకులు అవివేకులనియు వారిని మందలింపవలెననియు వారికి దోచినది. ప్రజలకు దేశభక్తిని ప్రబలచేయునట్టి జాతీయవీరుల స్మారక చిహ్నములుండదగిన ముఖ్యస్థానములలో నిట్టి స్మారక చిహ్నమునుంచుట అనుచితమని వారికి తోచనేలేదు.

ఈ సత్యాగ్రహమునకు జనరలు నీలు వ్యక్తితో నెట్టి సంబంధమును లేదని వేరుగా తెలుప నవసరము లేదు. దారుణకృత్యము లొనరించినవాడు జనరలు నీలు (ఆంగ్లేయుడు) కాక జనరలు వీరసింగ్ (భారతీయుడు) ఐనను వాని శిలావిగ్రహమును గూర్చి యిట్టి సత్యాగ్రహ మవసరమే యగును.

శాసన సభ్యులగు పాశ్చాత్యులు శిలావిగ్రహమును సమర్థించుచు మాటలాడిరి. వారు చాల శాంతముగాను యుక్తిగాను మాటలాడినను పాశ్చాత్యుల చిత్తవృత్తి వెల్లడి కాకపోలేదు. సామ్రాజ్యమును కాపాడుటకు జనరలు నీలుపద్ధతి యవసరమైనది. జనరలు నీలుచేసిన ఘోర కృత్యములను కప్పిపుచ్చుటకు అకృత్యములను నిరసించుచు గ్రంథములను వ్రాసిన ధర్మము గారిని నిరసింపవలసి వచ్చినది. భారతదేశ విప్లవము జరిగిన పిమ్మట కాన్పూరునందు [illegible] (1) 10 మంది హిందువులు జనరలు నీలు [illegible] సన్యాస పత్రము [illegible] కార్యములు [illegible] లలో నుండి చైనీయులని [illegible] ఏ పరిస్థితులలో [illegible] నట్టి [illegible]

[illegible] తెలుపవలెను, [illegible] బహుకాలమునుండి [illegible] విలువ వెలకట్టు మాటలే! ఇటీవల [illegible] బహుమానమిచ్చుట [illegible] ను సన్మాన పత్రము సమర్పింపబడలేదా! [illegible] ఓస్వాల్ గారు మరల భారత దేశమునకు విచ్చేసిరి. [illegible] సన్మాన పత్రమును సమర్పించుట యవసరమని తోచనేలేదా? [illegible] 110 మంది భారతీయులు [illegible] అని తలచబడి ప్రజల ఆదరమును [illegible] గా గోల్పోయిన రాజప్రతినిధులకుగూడ సన్మాన పత్రములను కానుకలను సమర్పింపబడలేదా!

ఏ భావములను ఆంగ్లేయులు వెల్లడించిన ఆంగ్లేయులు నిరసించెదరో ఆ భావములనే భారతీయులు వెల్లడించిన ఆంగ్లేయులు భారతీయులను ప్రశంసింతురని యెట్లు తోచును. ఒక సభలో ఒక భారతీయ విద్యార్థియగు రాజభక్తి తీర్మానమును గూర్చి మాటలాడుచు భక్తిప్రదేశమున నుండి మరచి "బ్రిటిషు దేశీయులందరును నాకు గురువులే. నేను సర్వస్వమును బ్రిటిషు వలననే బడయగలిగితిని" అని నుడువగా నొక గవర్నరు భార్య అతనిని చాల ప్రశంసించెనని నాకు బాగుగా జ్ఞాపకమున్నది. చెన్నపురి శాసన సభలో జరిగిన చర్చగూడ నిరీతిగా యుండుటచే నాకువారలు విచారము కలిగినది.

శాసన సభ్యులు ప్రతికూలముగా నుండిరను కారణమున సత్యాగ్రహ మొనరించుచున్న యువకులు నిరుత్సాహులు కాగూడదు. ప్రతి కూలురుగానున్న ఆంగ్లేయుల పట్లను భారతీయుల పట్లను సత్యాగ్రహులు ఆగ్రహముల జెందగూడదు. సత్యాగ్రహము నందును ఆత్మశక్తియందును పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండినచో యిపుడు ప్రతికూలురుగానున్నవారే రేపు అనుకూలురు కాగలరు. వారు దౌర్జన్యమును పూర్తిగా త్యజించి హద్దుమీరకుండ పనిచేయుచున్నచో వారికి విజయము గలుగుట నిశ్చయము

ఇంగ్లీషు స్త్రీల సంఖ్య

ఇంగ్లీషుస్థానమునందు స్త్రీల సంఖ్య తగ్గుచున్నదట. గత సంవత్సరము పదివేల జనసంఖ్యలో [illegible] పురుషులు హెచ్చిరి. కాని స్త్రీలు ౪౦ మందియే హెచ్చిరట

కొన్ని కుటీరపరిశ్రమలు

౧

మావద్ద నూతన విధముగ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

కాకతీయ గ్రంథమాల

వరంగల్లు

ఈ గ్రంథమాలలోని ప్రథమ సంవత్సర ప్రచురణములగు వసుంధర (నవల) ఆంధ్ర మంత్రులు (చరిత్రము) శ్రీ మౌర్యకీయము (ప్రబంధము) మా చందాదారులకు జనవరి ౧ వ తేదినుండి పంపుచున్నారము. ప్రవేశ రుసుము పోస్టేజితో గలసి మూడు పుస్తకముల వెల రు ౩-౦-౦ లు మాత్రమే. క్రొత్త చందాదారులు కాదలచినవారు ఆలసించిన చో నిరుత్సాహ పడవలసివచ్చును. శేషాద్రిరమణకవుల గ్రంథములన్నియు మా కార్యస్థానములో దొరకును.

శేషులపల్లి వెంకటాచలపతిరావు
మేనేజరు

కేంద్రసంఘమున దొరకు పుస్తకములు.

నిజాం రాష్ట్రోద్యమము	వెల రు.	౧కి ౩౦	ప్రతులు
నిజాంరాష్ట్రోద్యమ అభివృద్ధి మార్గములు	,,	౨౪	,,
నిజాం రాష్ట్రము యొక్క జనపరిగణన (మున్సిపాలిటీ)	,,	౧౨	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్రకవులు ౧ భాగము	,,	౧౬	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్రకవులు ౨ భాగము	,,	౧౬	,,
విద్యావిషయిక సభలను గూర్చి హైకోర్టు తీర్పు (ఉర్దూ)	,,	౧౮	,,

ఈ గ్రంథములు నిజాం రాష్ట్రములోని ప్రజలందరు చదివి తీరవలసినవి. వెంటనే వ్రాయుడు.

మాడపాటి హనుమంతరావు
కార్యదర్శి "ఆంధ్రజనకేంద్రము" రెసిడెన్సీ హైదరాబాదు.

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక:
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP

Printed and Published by S Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.